# బిల్లుల చెల్లింపులపై కార్పొరేషన్‌లో

# కలకలం


నవతరం

RNI NO. APTEL/2014/58326

తెలుగు దినపత్రిక


సంపుటి : -13 సంచిక : 120 ఎడిషన్ ఇన్‌ఛార్జ్ : నవచైతన్య శిరిగిరి

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం రాజమండ్రి

10-03-2026 మంగళవారం వెల : 1 /- పేజీలు : 4







| S.No | Date | Vr no | Type of bill | NAME | Particulars | Gross |
|---|---|---|---|---|---|---|
| 1 | 20.12.2025 | 346 | M Book | G V Ganesh | Painting and mural art to street lights poles in SMC MB NO 78(B)/2024-25 | 483175 |
| 2 | 20.12.2025 | 347 | M Book | G V Ganesh | Laying gravel at DB colony road sides berms in ward no 39 in SMC MB NO 37(B)/2024-25 | 78623 |
| 3 | 20.12.2025 | 348 | M Book | G V Ganesh | Supply , delivery of sluice valves of various sizes (250, 300 & 350 mm dia) for water supply maintenace purpose in SMC MB NO 111/2021-22 | 435005 |
| 4 | 20.12.2025 | 349 | M Book | G V Ganesh | Providing welcome entrance arch at Simhadwaram junction in SMC | 395695 |
| 5 | 20.12.2025 | 350 | M Book | G V Ganesh | supply & delivery DI double flanged sluice valves of various sizes (100, 150 & 200 mm dia) for water suply distribution network maintenance purpose in SMC MB NO 102/2019-20 | 272631 |
| 6 | 20.12.2025 | 351 | M Book | G V Ganesh | Providing temporary lighting arrangement at junction and main road on eve of Radhasapthami state festival held for a period of 3 days in SMC MB NO 203(B)/2024-25 | 345614 |
| 7 | 20.12.2025 | 352 | M Book | G V Ganesh | Providing welcome entrance arch at Pedapadu junction in SMC MB NO 166(B)/2024-25 | 354000 |
| 8 | 20.12.2025 | 353 | M Book | G V Ganesh | Providing welcome entrance arch at Nava Bharath junction in SMC MB NO 169(B)/2024-25 | 472000 |
| 9 | 20.12.2025 | 354 | M Book | G V Ganesh | removal of wet silt and refixing of man holes for existing drain from 7 road junction to day & night junction MB NO 12/2019-20 | 393930 |
| 10 | 20.12.2025 | 356 | M Book | G V Ganesh | Providing welcome entrance arch at Arasavilli temple in SMC MB NO 167(B)/2024-25 | 472000 |
| 11 | 20.12.2025 | 357 | M Book | G V Ganesh | Providing welcome entrance arch at Kotharoad junction in SMC MB NO 165(B)/2024-26 | 354000 |
| 12 | 20.12.2025 | 358 | M Book | G V Ganesh | removal of wet silt and refixing of man holes for existing drain from Pandurupulla junction to Market road MB NO 07/2023-24 | 230736 |
| 13 | 20.12.2025 | 359 | M Book | G V Ganesh | Laying of cc road in Buchayapeta street opposite to Runkana doctors house of ward 27 MB NO 54/2023-24 | 207262 |
| | | | | Total | | 4494671 |
| 14 | 20.12.2025 | 355 | M Book | M/s Neelima Contract works | Removal of wet silt and refixing of man holes for existing drain from day & night junction to Ramalaxman junction MB NO 260/2021-22 | 486034 |
| 15 | 28.12.2025 | 429 | C bill | M/s Ammaji Constructions | Supply & delivery of Raincoats for public health workers in SMC | 610789 |
| 16 | 20.12.2025 | 362 | M Book | M/s Mahesh constructions | Constructionof security guard room in collector bungalow ward no 37 in SMC MB NO 179(B)/2024-25,53/2021-22 | 382434 |
| 17 | 20.12.2025 | 363 | M Book | M/s Mahesh constructions | Repairs to existing community toilets at Relli veedhi, Hayathinagaram, Gujarathipeta & Gudi veedhi in SMC MB NO 73(B)/2024-25 | 534024 |
| 18 | 20.12.2025 | 365 | M Book | M/s Mahesh constructions | Laying of gravel road from plot 36 to plot 20 in Shivarammagar at chapuram ward no 19 in SMC MB NO 273(B)/2025-26 | 766845 |
| 19 | 20.12.2025 | 367 | M Book | M/s Mahesh constructions | Construction of compound wall to parking area in collector bungalow ward no 37 in SMC MB NO 182(B)/2024-25 | 486331 |
| | | | | Total | | 2169634 |
| 20 | 28.12.2025 | 422 | C bill | Sri Surya Digitals | Supply and fixing of 75 years of Srikakulam celebration Hoardings in SMC | 252520 |
| 21 | 28.12.2025 | 423 | C bill | Sri Surya Digitals | Supply and fixing of 75 years of Srikakulam celebration Hoardings in SMC | 280368 |
| | | | | | | 532888 |
| 22 | 20.12.2025 | 360 | M Book | Yandapalli Maleswara Rao | Construction of entrance gate column and fixing of gates, electrical arrangements to security room in collector bungalow ward no 37 in SMC MB NO 180(B)/2024-25, 55/2019-20 | 273556 |
| 23 | 28.12.2025 | 467 | EMD | G Saptha Raju | Refund of Deposits | 1091 |




- ముందుగా పనులు చేసిన కాంట్రాక్టర్లకు అన్యాయం..?
- వెనుక చేసిన పనులకు ముందే బిల్లుల చెల్లింపులా..?
- 'మచ్చిక' ఉంటేనే చెల్లింపులు జరుగుతున్నాయా..?
- రూ.80 లక్షల బిల్లుల విషయంలో వివాదం
- నిధి యాప్ అప్రూవల్ తర్వాత కూడా గందరగోళం
- అధికారులు-సిబ్బంది పాత్రపై అనుమానాలు
- ఎమ్మెల్యే జోక్యం కోరుతున్న బాధిత కాంట్రాక్టర్లు

**(నవతరం ప్రతినిధి శ్రీకాకుళం)**

శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపుల అంశం తీవ్ర వివాదానికి దారితీసింది. ముందుగా పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా, తర్వాత పనులు చేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో బిల్లులు అందని కాంట్రాక్టర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కార్పొరేషన్‌లో జరుగుతున్న వ్యవహారాలపై గగ్గోలు పెడుతున్నారు. సాధారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేసిన క్రమంలోనే బిల్లులు చెల్లింపులు జరగాల్సి ఉంటుంది. అయితే కార్పొరేషన్‌లో మాత్రం ఈ నిబంధనలు పట్టించుకోకుండా, కొందరు అధికారులకు, సిబ్బందికి మచ్చిక చేసుకున్న వారికి మాత్రమే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కొందరు కాంట్రాక్టర్లు అధికారులకు కానుకలు, ఇతర ప్రయోజనాలు అందజేస్తే వారి పనులు వెనుక చేసినప్పటికీ ముందుగా బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయనే ఆరోపణలు వెలువడుతున్నాయి.

గత సంవత్సరం డిసెంబర్ నెలలో సుమారు రూ.80 లక్షల మేర బిల్లులు చెల్లించేందుకు నిధి యాప్ ద్వారా సంబంధిత శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం. ఈ బిల్లులకు సంబంధించిన అప్రూవల్ ప్రక్రియ పూర్తయ్యాక కూడా అందరికీ సమానంగా చెల్లింపులు జరగకపోవడం వివాదానికి దారి తీసింది. ముఖ్యంగా ముగ్గురు కాంట్రాక్టర్లకు మాత్రమే బిల్లులు చెల్లించగా, ముందుగా పనులు పూర్తి చేసి లక్షల రూపాయలు ఖర్చు పెట్టిన ఇతర కాంట్రాక్టర్లు ఇంకా తమ బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు.

ఈ నేపథ్యంలో బిల్లులు అందని కాంట్రాక్టర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు, సిబ్బంది కొందరి నుంచి మొత్తాలు స్వీకరించి, నిబంధనలు పట్టించుకోకుండా తమకు అనుకూలంగా వ్యవహరించారని వారు ఆరోపిస్తున్నారు. మానవీయ కోణం లేకుండా, న్యాయ బద్ధతను పక్కనపెట్టి ముగ్గురికే బిల్లులు చెల్లించడం సరైన విధానం కాదని వారు అంటున్నారు.

తాము ముందుగా పనులు పూర్తి చేసి ప్రభుత్వానికి సేవలు అందించినప్పటికీ, బిల్లులు అందక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. లక్షల రూపాయలు అప్పులు చేసి పనులు పూర్తి చేసిన తర్వాత కూడా చెల్లింపులు నిలిచిపోవడంతో తమ పరిస్థితి దయనీయంగా మారిందని చెబుతున్నారు.

ఈ అంశంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని వారు కోరుతున్నారు.

అలాగే స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ విషయంపై జోక్యం చేసుకుని ముందుగా పనులు చేసిన కాంట్రాక్టర్లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ముందుగా పనులు చేసిన వారిని పక్కనపెట్టి వెనుక పనులు చేసిన వారికి ఎందుకు ప్రాధాన్యం ఇచ్చారో పూర్తి స్థాయిలో విచారణ జరపాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు. అవసరమైతే ఈ వ్యవహారంపై ఉన్నత స్థాయి దర్యాప్తు కూడా జరగాలని వారు అంటున్నారు.

ఏది ఏమైనప్పటికీ శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్‌లో బిల్లుల చెల్లింపుల అంశం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

కార్పొరేషన్‌లో జరుగుతున్న ఈ లొల్లికి ఎవరూ వైద్యం చేస్తారా..? బాధిత కాంట్రాక్టర్లకు న్యాయం జరుగుతుందా..? అనే ప్రశ్నలకు సమాధానం కోసం అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

"ఇదిలా ఉంటే, బిల్లులు పొందిన ఆ ముగ్గురు కాంట్రాక్టర్లు ఎవరు..? గతంలో వారి పనుల పరిస్థితి ఏమిటి..? ఇప్పుడు తమ బిల్లులు క్లియర్ చేసుకోవడానికి ఎలాంటి అవినీతికి పాల్పడ్డారు..? అనే విషయాలపై మరిన్ని సంచలన వివరాలతో త్వరలోనే..."

## సీడి పేట గ్రామానికి రోడ్డు వేయాలంటూ గ్రామస్థులు వినతి

**(నవతరం-శ్రీకాకుళం)**

శ్రీకాకుళం జిల్లాలో కాదు దేశ వ్యాప్తంగా దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు పేరు తెలియని వ్యక్తి లేడు..... ఆయన పార్టీ పరంగా పార్టీకి సేవలందిస్తూనే తమ ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశారు. జిల్లా వ్యాప్తంగా ఆయన చేసిన సేవలను ఎవ్వరూ కాదనలేరు. ఆయన మరణం తరువాత రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆయన తనయుడు రామ్మోహననాయుడు కూడా రాజకీయాల్లో రాణించారు. మూడు సార్లు ఎంపిగా శ్రీకాకుళం ప్రజలు ఆదరించారు. ఈ సారి కేంద్ర మంత్రి అయ్యారు. అందరూ ఎంతో సంతోషం పడుతున్నారు. అయితే శ్రీకాకుళం నియోజకవర్గంలోని శ్రీకూర్మం పంచాయితీ పరిధిలో సీడిపేట గ్రామానికి తారు రోడ్డు గానీ, సిమెంట్ రోడ్డు గానీ వేయాలని గ్రామస్థులు పది సంవత్సరాలగా కోరుతున్నారు. గత వైసీపీ హయాంలో రోడ్డు వెయ్యలేదు. ఇప్పుడు కూటమి సర్కార్ వచ్చాక రోడ్డును శాంక్షన్ చేసినప్పటికీ పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. తమ గ్రామానికి ఎమ్మెల్యే శంకర్ వచ్చారని చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రోడ్డుపనులు ప్రారంభం కావడం లేదని మదన పడుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు తమ గ్రామ సమస్యపై దృష్టి సారించి తారు రోడ్డు వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పార్టీ బలోపేతానికి అంకితభావంతో పని చేయాలి

- నియోజకవర్గాల పరిశీలకుల సత్కారం
- మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు




**(నవతరం-శ్రీకాకుళం)**

శ్రీకాకుళం జిల్లాలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియమించిన పరిశీలకులు సోమవారం మాజీ మంత్రి శ్రీ ధర్మాన ప్రసాదరావును ఆయన శ్రీకాకుళంలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ధర్మాన ప్రసాదరావు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ధర్మాన ప్రసాదరావు, పార్టీ ఇచ్చిన -మిగతా 2లో

## శ్రీకాకుళంలో మహిళా శక్తికి ఘన వందనం

- ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- జాబిలి ఎస్ఎస్ఆర్ క్రిస్టల్ ప్యాలెస్‌లో మహిళా సత్కార సభ
- జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 700 మంది మహిళలకు శాలువాలు, జ్ఞాపికలతో ఘన సన్మానం
- మహిళలు సహనం, ధైర్యానికి ప్రతీకలు- మాజీ కేంద్రమంత్రి డా. కిల్లి కృపారాణి
- ప్రతి మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి- తమ్మినేని వాణి
- మహిళల సాధన దేశానికి కీర్తి కిరీటం - తెలుగు మహిళ అధ్యక్షురాలు గోండు స్వాతి శంకర్
- మహిళా ప్రతిభను గౌరవించడమే లక్ష్యం- ఎస్ఎస్ఆర్ ట్రస్ట్ అధినేత డా. సూర శ్రీనివాసరావు

2లో



ఎడిటోరియల్

# ఇరకాటంలో భారత్!

మనదేశం నిర్వహించిన మిలన్ 2026 నౌకాదళ విన్యాసాలకు హాజరైన 74దేశాలలో ఇరాన్ ఒకటి. విశాఖలో ఫిబ్రవరి 15 నుంచి 26వ తేదీ వరకు జరిగిన కార్యక్రమంలో పాల్గొని స్వదేశానికి పయనమైన ఐరిస్‌దేనా అనే దాని యుద్ధనౌకను శ్రీలంక సమీపంలో ఎలాంటి హెచ్చరికలు లేకుండా జలాంతర్గామి టార్పెడోతో దాడిచేసి ముంచివేసింది. ఆ నౌకలో ఉన్న 130 మంది నావికుల్లో బతికిన వారు 32మందే. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అనేక యుద్ధాలు జరిగాయి, కానీ, ఏ ఒక్కదానిలోనూ ఇలా టార్పెడోతో మరోదేశ నౌకను ముంచిన ఉదంతం లేదు. ఈ దాడితో ఇరాన్ మీద జరుపుతున్న యుద్ధాన్ని మన ప్రధాని నరేంద్రమోడీ జిగినీదోస్తు డోనాల్డ్ ట్రంప్ మనపెరటి తోట హిందూ మహా సముద్రంలోకి తెచ్చినట్లయింది.

ఇది మనకు ఆందోళన కలిగించటమే కాదు, గర్హనీయం కూడా. అయినా సరే మన ప్రధాని నోరు మెదపరు. ఖండించే ధైర్యం 56 అంగుళాల ఛాతీకి లేకపోయినా కనీసం ఈ ఉదంతం పట్ల ఎలాంటి ఆందోళన కూడా వెల్లడించకపోవటాన్ని ఏమనాలి? విశాఖలో జరిగిన విన్యాసాలకు ఇరాన్ నౌక వచ్చింది మన ఆహ్వానం మీద తప్ప యుద్ధానికి కాదు. అమెరికాను కూడా ఆహ్వానించాం, విశాఖ వచ్చిన ఇరాన్ నౌకను తిరుగు ప్రయాణంలో పేల్చివేయాలన్న దుష్ట నిర్ణయానికి ముందే వచ్చిన కారణంగానే తన నౌకలకూ అదే పరిస్థితి ఎదురు కావచ్చనే దూరాలోచనతో విశాఖకు కేవలం కొందరు అధికారులను తప్ప నౌకలను పంపలేదని తేలిపోయింది. దీన్ని మన ముసలి జేమ్స్ బాండ్ అజిత్ దోవల్ పసిగట్టి అతిధిని హెచ్చరించటంలో విఫలమైనట్లు కనిపిస్తోంది.

యుద్ధాలు, ఉద్రిక్తతలు తలెత్తినపుడు శత్రుదేశాలకు చెందిన నౌకలు తమ జలాల్లోకి అనుమతి లేకుండా ప్రవేశిస్తే హెచ్చరికలు చేయటం, ఉల్లంఘిస్తే పేల్చివేతకు పాల్పడవచ్చు. కానీ, అంతర్జాతీయ జలాల్లో ఉన్నపుడు అది కూడా కొన్ని వేల కిలోమీటర్ల దూరంలో మరొక ఖండంలోని ఒక నౌకను అమెరికా పేల్చివేయటం అంతర్జాతీయ సూత్రాలకు విరుద్ధం. భారతీయ విలువలు, సాంప్రదాయాలను తాము మాత్రమే పాటిస్తున్నట్లు కాషాయ నేతలు చెప్పుకుంటారు. తమ్ముడు తనవాడైనా ధర్మం ధర్మమే అన్న సూక్తి ప్రకారం ఎవరు తప్పు చేసినా చెప్పాలా వద్దా? అందులోనూ ప్రపంచ రాజకీయాల్లో ఒక ప్రముఖ పాత్ర పోషించాలని భావిస్తున్న నేతలు పరీక్షా సమయం వచ్చినపుడు మౌనంగా ఉంటే మిగతా దేశాలు మనవైపు చూస్తాయా?

మనకు అత్యంత సమీపంలోకి అమెరికా జలాంతర్గామి వచ్చి మన అతిధి నౌకను పేల్చివేయటాన్ని నిరోధించటంలో మనం ఎందుకు విఫలమయ్యాం? పరిస్థితులు తారు మారైతే ఇలా వచ్చి అలా మన మీద దాడి చేస్తే పరిస్థితి ఏమిటి? పాకిస్థాన్ జలాంతర్గాములు వచ్చినా ఇంతేనా? రెండవది తెలిసి ఉంటే మనకు ఇబ్బంది కలిగించే దాడి నివారణకు మోడీ ఎందుకు పూనుకోలేదు! ఇలా ఎన్నో అనుమానాలు, సందేహాలు. ఈ నేపథ్యంలోనే మన నౌకాకేంద్రాలను అమెరికా వినియోగించుకుంటున్నదనే ప్రచారం వైరల్ అయింది. రాచపీనుగ ఒంటరిగా పోదన్నట్లు డోనాల్డ్ ట్రంప్ సాధ్యమైనంత మందిని తనతో తీసుకుపోయేందుకు ఒక ఎత్తుగడగా శ్రీలంక వద్ద నౌకను పేల్చివేయించి ఉండవచ్చు. ఇలాంటి వాడా మనకు మిత్రుడు! మనలను ఇంకా మిత్రదేశంగానే పరిగణిస్తున్న కారణంగా ఇరాన్ సున్నితంగా "భారత నౌకాదళ అతిధి"గా వచ్చిన తమ నౌకను పేల్చివేసినట్లు వర్ణించింది. మీ వైఖరి ఏమిటో తేల్చుకోవాలి, చెప్పాలన్న అంతరార్థం కూడా దీనిలో ఇమిడి ఉంది. అమెరికా-ఇజ్రాయిల్ పన్నిన వలలో చిక్కుకోవద్దని గల్ఫ్‌దేశాలను హెచ్చరిస్తూ సౌదీ అరేబియా మీడియా సంపాదకులలో ఒకడైన అద్వాన్ ఆల్ ఆహమరీ చేసిన వ్యాఖ్యలు ఎవరికైనా వర్తిస్తాయి. భారత్ ఆతిథ్యమిచ్చిన విన్యాసాలకు హాజరై తిరిగి వెళ్తున్న నౌకను పేల్చివేయటం ద్వారా మన ఇరుగుపొరుగును యుద్ధ ప్రాంతంలోకి సమర్థవంతంగా అమెరికా నెట్టిందని రక్షణ వ్యవహారాల నిపుణుడు బ్రహ్మ చెలానే చేసిన వ్యాఖ్యలను కొట్టిపారవేయలేము. దాడి జరిగింది మన జలాల్లో కాదు కదా మనకేం బాధ్యత ఉంటుంది అని తెలివిగా తర్కాన్ని ప్రదర్శించ వచ్చు. హిందూమహా సముద్రం మన పెరటితోట వంటిది, అక్కడ జరిగే ప్రతిపరిణామం మనల్ని ఏదో విధంగా ప్రభావితం కావిస్తుంది.

అదే అమెరికా, చైనా తీరంలో అలాంటి పనులు చేస్తే అవి ఊరుకుంటాయా ? మౌనంగా ఉన్నారంటూ గత కొద్ది రోజులుగా తీవ్రమైన విమర్శలు రావటంతో నరేంద్ర మోడీ తొలిసారిగా నోరు విప్పారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలసి గురువారం నాడు సంయుక్త పత్రికా గోష్టిలో మాట్లాడుతూ మిలిటరీ ఘర్షణలు ప్రపంచ సమస్యలను పరిష్కరించలేవంటూ సుభాషితం చెప్పారు. మంచిదే ఈ మాత్రానికి ఆ చెప్పేదేదో ఇరాన్‌పై దాడులను ప్రారంభించిన వెంటనే తానే స్వయంగా చెప్పి ఉండవచ్చు, ఒక చిన్నదేశాధినేత తోడు లేకుండా ఎందుకు మాట్లాడలేకపోయారు! అదే విధంగా హత్యకు గురైన ఖమేనికి సంతాపం తెలుపుతూ గురువారం నాడు మన విదేశాంగశాఖ ప్రతినిధి ఇరాన్ రాయబార కార్యాలయానికి వెళ్లి సంతాప పుస్తకంలో సంతకం చేసి వచ్చారు. ఇదీ అంతే, హత్యను ఖండించటానికి నోరు రాలేదు సరే, సంతాపం తెలపటానికి కూడా ఇంత తటపటాయింపా? కొంపదీసి దీనికీ అమెరికా అనుమతి కోసం ఆగారా అని ఎవరైనా అంటే తప్పుపట్టగలమా?

# శ్రీకాకుళంలో మహిళా శక్తికి ఘన వందనం

(నవతరం శ్రీకాకుళం )







శ్రీకాకుళం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా సత్కార సభ ఘనంగా నిర్వహించారు. శ్రీకాకుళంలోని జాబిలి ఎస్ఎస్ఆర్ క్రిస్టల్ ప్యాలెస్‌లో జరిగిన ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మాజీ కేంద్రమంత్రి డా. కిల్లి కృపారాణి, మాజీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం సతీమణి తమ్మినేని వాణి, శ్రీకాకుళం ఎమ్మెల్యే గోండు శంకర్ సతీమణి మరియు తెలుగు మహిళ అధ్యక్షురాలు గోండు స్వాతి శంకర్, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన ప్రమీల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న సుమారు 700 మంది మహిళలను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. మహిళల కృషిని ప్రశంసిస్తూ వారికి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా మాజీ కేంద్రమంత్రి డా. కిల్లి కృపారాణి మాట్లాడుతూ మహిళలు సహనం, ధైర్యానికి ప్రతీకలని అన్నారు. కుటుంబ వ్యవస్థను నిలబెట్టే శక్తి మహిళలదేనని పేర్కొన్నారు. సమాజంలో మహిళల పాత్ర కీలకమని, వారు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతున్నారని తెలిపారు. తమ్మినేని వాణి మాట్లాడుతూ మహిళలు సృష్టికి మూలమని, వారి వల్లే సమాజం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం ద్వారా మహిళల సాధనలను గుర్తుచేసుకోవాలని పిలుపునిచ్చారు.

తెలుగు మహిళ అధ్యక్షురాలు గోండు స్వాతి శంకర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక మహిళలు రాజకీయాలు, క్రీడలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. యువత మహిళలు వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆముదాలవలస ఎమ్మెల్యే కూన ప్రమీల మాట్లాడుతూ మహిళ అంటే ఓర్పు, సహనానికి మారుపేరని అన్నారు. కుటుంబం నుండి సమాజం వరకు మహిళలు గొప్ప బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని చెప్పారు. మహిళలకు గౌరవం, సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రస్ట్ అధినేత డా. సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళల ప్రతిభను గౌరవించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో కూడా మహిళల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళల ప్రతిభను గౌరవిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం శ్రీకాకుళం నగరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పార్టీ బలోపేతానికి అంకితభావంతో పని చేయాలి

మొదటిపేజీ తరువాయి

బాధ్యతలను పరిశీలకులు అత్యంత నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యకర్తలతో సమన్వయం పెంచుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరింతగా చేర్చేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి నియోజకవర్గంలో పార్టీ శక్తిని పెంచేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ముందుకు సాగితే పార్టీకి మరింత బలం చేకూరుతుందని ధర్మాన స్పష్టం చేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అసలైన బలం అని పేర్కొన్న ఆయన, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి నాయకుడి బాధ్యత అని అన్నారు.

నియోజకవర్గాల పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి పార్టీ అధిష్టానానికి నివేదిక ఇవ్వాలని పరిశీలకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు నియమితులైన పరిశీలకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిత్యావసర గ్యాస్ సిలిండర్ ధరపై యుద్ధం బూచి

## టెక్కలి సిపిఎం నాయకులు నిరసన



**నవతరం టెక్కలి**

స్థానిక టెక్కలి మండల కేంద్రం ఆదిఆంధ్ర వీధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిపిఎం నాయకులు నంబూరు షణ్ముఖరావు ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ ల ధరలు పెంపుదలను నిరసిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటగ్యాస్ ధరలు పెంపుదలను ఉపసంహరించాలిఅని నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల వలన సామాన్య ప్రజల జీవన విధానం అస్తవ్యస్తంగా ఉన్న ది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను అమాంతంగా పెంచింది. ఇంటి వాడక సిలెండర్ పై 60రూపాయలు, దుకాణాలు వాడే సిలిండర్లు పై 115 రూపాయలు చొప్పున పెంచారని . యుద్ధం బూచి చూపి గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచడం ద్వారా ప్రజలపై మరింత భారాలు వేస్తున్నారు అని తక్షణం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించాలని మా సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని వారు తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున గ్యాస్ సిలిండర్ల ధరలు పెంపుదలతో మహిళలు అంతా ప్రభుత్వ తీరును నిరచిస్తున్నారని. బిజెపి తో అంటకాగిన కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలని సిపిఎం నాయకుడు నంబూరు షణ్ముఖరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్జాన లక్ష్మణరావు,కొల్లి యల్లయ్య, దమయంతి, హెచ్ ఈశ్వరరావు,బి.వాసుదేవరావు, దుర్గా ప్రసాద్, మరియు మహిళలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఆశాదీపిక ఫౌండేషన్ ఘన సన్మానం

## -అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చీరలు, స్వీట్లు పంపిణీ

(నవతరం శ్రీకాకుళం)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆశాదీపిక ఫౌండేషన్, శ్రీకాకుళం ఆధ్వర్యంలో స్థానిక ఇందిరానగర్ కాలనీ లో పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానం నిర్వహించి వారికి చీరలు మరియు స్వీట్లు పంపిణీ చేసి సమాజ సేవలో కార్మికుల పాత్రను కొనియాడారు.

ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి నల్లి ఆశా దీపిక మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు సమాజ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఆశాదీపిక ఫౌండేషన్ గత 12 సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం తమకు గర్వకారణమని అన్నారు.





ఈ సందర్భంగా ఆశాదీపిక ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ నల్లి రవికుమార్ మాట్లాడుతూ కరోనా వంటి మహమ్మారులు మరియు ఇతర అంటువ్యాధులు విస్తరించిన సమయంలో తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా తమ కుటుంబ ప్రాణాలను కూడా పణంగా పెట్టి ప్రజల ఆరోగ్యం కోసం సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమని అన్నారు.



స్థానిక గోవింద నగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీ విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ ఆశాదీపిక ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజాహిత కార్యక్రమాలని క్షేత్రస్థాయిలో ఉన్న పారిశుధ్య కార్మికులను గుర్తించి వారికి సన్మానం చేపట్టడం అనేది ఒక బృహత్తర కార్యక్రమమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ సమాజానికి సేవ చేయడం ఆశాదీపిక ఫౌండేషన్ ప్రత్యేకత అని పలువురు ప్రశంసించారు.

సానిటరీ ఇంచార్జ్ రామారావు గారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో చక్రవర్తి, భాస్కర్, సత్యవతి,నక్షత్ర,జి రమణ, కే వెంకటరావు, వెంకట్, హృతిక్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఘోర నరబలికి అంతమెప్పుడు..?



ఏమిటి ఈ దానవత్వం..?
మనిషిని మింగేస్తున్న మృత్యువులా...

క్రూరత్వపు చిమ్మచీకటి అంతమై
శాంతి కాంతి కిరణాలుదయించే దెన్నడు.?

మానవత్వం మళ్ళీ ప్రాణం పోసుకుని
ఒకే తల్లి కన్నబిడ్డల్లా కలిసే రోజెన్నడు..?

ప్రేమ కరుణ దయ జాలి క్షమ
క్షీర సాగరాలై ఉప్పొంగేదెన్నడు..?

ఎడారిలో ఒయాసిస్సులా
శాంతి ఒప్పందాలు కుదిరేదెన్నడు..?

ఈ రక్తపాతపు భీకర మా"రణ"హోమం
ఆగేదెన్నడు ప్రశాంతత పల్లవించే దెన్నడు.

పవిత్రగ్రంథాల సూక్తులు మట్టిపాలై ఎండిన
పూలదండల్లా రాలిపోయే...

మతపెద్దల శాంతి మంత్రాలు
అరణ్యరోదనలై గాలిలో కలిసిపోయె...

రెక్కలు విరిగిన శాంతి కపోతాలు
తుఫానులో చిక్కుకున్న పక్షుల్లా తల్లడిల్లే..

శిథిలాల కుప్పల మధ్య జనారణ్యం వేటగాన్ని
చూసి వణికే జింకలగుంపాయె

అరచేతిలో ప్రాణాలు గుండెల్లో వణుకు
నీరులేని చెరువులో చేపలై కొట్టుమిట్టాడే...


చేయని నేరానికి ఏమిటి ఈ నరమేధం
బలిపీఠంపై మూగజీవాల హాహాకారాల్లా...



కవి రత్న
సాహిత్య ధీర,
సహస్ర కవి భూషణ్,
**పోలయ్య కూకట్లపల్లి,**
అత్తాపూర్, హైదరాబాద్

# చౌధరి రాధాకృష్ణ కు... ఉదయభాస్కర్ సేవా రత్న రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కార ప్రదానం...

**నవతరం-శ్రీకాకుళం**



జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, బహుముఖ ప్రజ్ఞాశాలి చౌధరి రాధాకృష్ణ కు ' ఉదయభాస్కర్ సేవా రత్న రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం లభించింది. అరసవల్లి (శ్రీకాకుళం) నగరానికి చెందిన మణిపాత్రుని క్రియేటివ్ అకాడమీ రాధాకృష్ణ ను ఈ అవార్డుకు ఎంపిక చేసారు. ఆదివారం శ్రీకాకుళం కేంద్ర గ్రంథాలయం కళా వేదికలో కన్నుల పండుగగా జరిగిన కార్యక్రమంలో అకాడమీ వ్యవస్థాపకులు మణిపాత్రుని నాగేశ్వరరావు, అధ్యక్షులు భాగ్యలక్ష్మి, అకాడమీ కార్యవర్గ సభ్యుల నేతృత్వంలో ముఖ్య అతిథి , జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి బలివాడ మల్లేశ్వర రావు చేతుల మీదుగా ఈ అవార్డును అందజేసారు.

ఉదయభాస్కర్ సేవా రత్న రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం అందుకున్న చౌధరి రాధాకృష్ణ విద్య, సాహిత్య, పరిశోధన,సేవా రంగాల్లో విశిష్ట సేవలనందజేసి అనేక జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రశంసలు, అవార్డులు, సత్కారాలు అందుకున్నారు.

హైస్కూల్ స్థాయిలో సైన్స్ క్లబ్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన, శాస్త్రీయ దృక్పథం అలవచడంలో విశేష కృషి చేసారు. జూనియర్ రెడ్ క్రాస్ శ్రీకాకుళం జిల్లా సమన్వయాధికారిగా సేవలందజేసి సుమారు వంద పాఠశాలల్లో జె ఆర్ సీ గ్రూపులనేర్పాటు చేసి విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని కల్పించారు. ఈ కాలంలో జె ఆర్ సీ/ వై ఆర్ సీ విద్యార్థులు కోహిమా(నాగాలాండ్), తిరునల్వేలి (తమిళనాడు), బెంగళూరు, కురుక్షేత్ర (హర్యానా), భువనేశ్వర్, హైదరాబాద్ లలో జరిగిన జాతీయ సమైక్యతా శిబిరాల్లో పాల్గొన్నారు. రాధాకృష్ణ సేవలను గుర్తించిన నాటి రాష్ట్ర గవర్నర్ బంగారు పూత పూసిన వెండి మెడల్, ప్రశంసా పత్రం అందజేశారు.

కేంద్ర ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్ర కు అనుబంధంగా నెలకొల్పిన జిల్లా యువజన సారధ్య సంఘం డైరెక్టర్ గా సేవలందించిన రాధాకృష్ణ సారవకోట సమితి లో సుమారు వంద యువజన సంఘాల ఏర్పాటుకు ప్రోత్సహించి వారిద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విశేష సేవలందించారు. అక్షరాస్యతా కార్యక్రమం లో భాగంగా ప్రారంభించిన అక్షర క్రాంతి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి వేలాది మంది యువతను అక్షరాస్యులుగా చేసారు.

ఎ పీ టి ఎఫ్ వారి ఉపాధ్యాయ ప్రగతి పత్రిక సంపాదకులుగా, ఈ సంఘ సారవకోట సమితి కార్యదర్శి గా పనిచేసి ఉపాధ్యాయ లోకానికి ఎనలేని సేవలందించారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సంఘం జాతీయ అధ్యక్షులు గా, అనేక సేవా సంస్థల్లో సభ్యునిగా విభిన్న రంగాల్లో విశిష్ట సేవలనందజేస్తున్న రాధాకృష్ణ కు సేవా రత్న అవార్డును ప్రదానం చేయడం సముచితమైనదని అవార్డు ప్రదాన సభలో వక్తలు ముక్త కంఠంతో పేర్కొన్నారు.

# ఘనంగా 'ఉదయభాస్కర్' రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారాల ప్రదానం

- మణిపాత్రుని క్రియేటివ్ అకాడమీ ఆధ్వర్యంలో కార్యక్రమం
- వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన ప్రముఖులకు సత్కారం
- ఉగాది సందర్భంగా ముందస్తుగా అవార్డుల ప్రదానం
- కళ, సాహిత్యం, వైద్యం, విద్య తదితర రంగాల వారికి గౌరవం









**నవతరం-శ్రీకాకుళం**

స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ సమావేశ మందిరంలో ఆదివారం మణిపాత్రుని క్రియేటివ్ అకాడమీ (ఎం.సి.ఎ) ఆధ్వర్యంలో 'ఉదయభాస్కర్ రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారాలు' ఘనంగా ప్రదానం చేశారు. నాగేశ్వరరావు-భాగ్యలక్ష్మి దంపతులు మరియు ఎంసీఏ సభ్యులు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పలువురు ప్రముఖులను సన్మానించారు.


ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నాగేశ్వరరావు మణిపాత్రుని మాట్లాడుతూ తన తండ్రి ఉదయభాస్కర్ స్మారకంగా ఈ అవార్డులను కళాకారులు, మేధావులకు అందించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా ఈ రాష్ట్రస్థాయి పురస్కారాలను అందజేస్తున్నట్లు చెప్పారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత డి.ఇ.వో బలివాడ మల్లేశ్వరరావు మాట్లాడుతూ వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి పురస్కారాలను అందించడం ద్వారా ఎంసీఏ మరింత ఘనత చాటుకుంటోందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతిభను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పురస్కార గ్రహీతలలో సాహిత్య రత్నగా తెప్పల కృష్ణమూర్తి, డబ్బీరు గోవిందరావు, భోగెల ఉమామహేశ్వరరావు, జ్యోతిష్య రత్నగా తెన్నేటి విక్రమశర్మ, వైద్య రత్నగా డాక్టర్ బాన్న సంజీరావు, డాక్టర్ రేజేటి శిరీష, డాక్టర్ తామాడ శ్యామల, నటరత్నగా నిక్కు హరి సత్యనారాయణ, విద్యారత్నగా బలివాడ మల్లేశ్వరరావు, జ్యోతీ ఫ్రెడరిక్, ఉత్తమ యువ జర్నలిస్టుగా శిరిగిరి నవచైతన్య, సంగీత రత్నగా పురుషోత్తం లీలా మోహన్, శ్యామలరావు, పున్నాన ప్రియం వదన అవార్డులు అందుకున్నారు.

అలాగే బాలరత్నాలుగా లిప్పి శ్రీవల్లి, జయదేవ్ కుమార్, వేదశ్రీ, సోనా దేవరాజు, కోటబొమ్మాళి మరియు ఇప్పిలి ఉన్నత పాఠశాలల బాలికలు సత్కారం పొందగా, క్రీడా రత్నగా నలినీ కుమార్ అవార్డు అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, శ్రావణి, అమ్ములమ్మ, కుప్పిలి మధుబాబు, గోపికృష్ణ, పాత్రుని రామకృష్ణ, దమ్ము రామారావు, ఎన్టీవీఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిసిసి అధ్యక్షులుగా సనపల అన్నాజీ రావు బాధ్యతల స్వీకరణ



**నవతరం-శ్రీకాకుళం**

జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) నూతన అధ్యక్షులుగా సనపల అన్నాజీ రావు సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రీమతి కిల్లి కృపారాణి, డాక్టర్ కిల్లి రామ్మోహన్ రావు, మాజీ డిసిసి అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావు, అంబటి కృష్ణారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రెల్ల సురేష్ తదితరులు హాజరయ్యారు.

అలాగే వివిధ నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన అభ్యర్థులు, నియోజకవర్గ కోఆర్డినేటర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, డిసిసి కార్యవర్గ సభ్యులు పాల్గొని అన్నాజీ రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి నరసింహమూర్తి, మాసుపత్రి చక్రవర్తి రెడ్డి, కరిమజ్జి మల్లేశ్వరరావు, మజ్జి త్రినాథ్ బాబు, డాక్టర్ కవిటి గోపాలకృష్ణ, చింతాడ దిలీప్, కెవిఎల్ సి ఈశ్వరి, బొచ్చు కృష్ణవేణి, ఆబోతుల వెంకటనాయుడు, కొత్తకోట్ల సింహాద్రి నాయుడు, ఇజ్జురోతు రమణ, దుప్పట్ల మధుసూదన్ రావు, మామిడి సత్యనారాయణ, తెంబూరు మధుసూదన్ రావు, చాన్ బాషా, పూడి కిరణ్ కుమార్, మజ్జి మురళీమోహన్, కూన రామారావు, బొడ్డేపల్లి గోవింద గోపాల్, లఖినేని నారాయణరావు, బస్వా షణ్ముఖరావు, లఖినేని సాయిరాం, బొడ్డేపల్లి రవికుమార్, కొయ్య ప్రసాద్, జి. రామారావు, కూరాకుల వెంకటరావు, దేశెల్ల గోవిందమల్లిబాబు, తంగుడు వీర్రాజు, వి. శాంతారావు, గుంటబరిక అప్పారావు, గొల్లపల్లి, శ్రీరంగం సురేష్, గంగు కొండలరావు, లుకలాపు సింహాచలం, ఎండి సాదుల్లా ఖాన్, బేరి వెంకట్రావు, పలపాల రమేష్ కుమార్, సోడవరం చంద్రశేఖర్, సూరియా బేగం, తాండ్రోతు గణపతి, కొత్తకోటలు జోగి నాయుడు, డి. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు సనపల అన్నాజీ రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రీమతి కిల్లి కృపారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా పలువురు మహిళలను సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కిల్లి కృపారాణి, డిసిసి అధ్యక్షులు సనపల అన్నాజీ రావు మాట్లాడుతూ మహిళ అనేది శక్తి స్వరూపమని, ఈ సమస్త విశ్వానికి ఆమె మూలాధారమని పేర్కొన్నారు.

నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించేందుకు సమాజం మొత్తం అండదండగా నిలవాల్సిన బాధ్యత మనందరిదని వారు తెలిపారు.

# మహిళా సాధికారితతో దేశ ప్రగతి



**నవతరం-శ్రీకాకుళం**

మహిళా సాధికారితతో దేశ ప్రగతి సాధ్యమవుతుందని షిర్డీసాయిబాబా మందిర కమిటీ చైర్మన్, సాయి డెంటల్ కళాశాల అధినేత డాక్టర్ మధుకర్ విలేకర్ అన్నారు. కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో షిర్డీసాయి యోగాసెంటర్, గౌతమ్ నగర్, బాబా, మారుతీ వాకర్స్ క్లబ్, శ్రీప్రగతి మహిళా మండలి, శక్తి ఎంపవరింగ్ ఉమెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని విశాఖ-బి కాలనీ షిర్డీసాయిబాబా మందిరంలో మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పీడీ కె.రూపలత మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించడంతో పాటు పిల్లల ఆరోగ్యంపైన అంతే శ్రద్ధ వహించాలన్నారు. డాక్టర్ వండాన ఆసుపత్రి అధినేత, ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సచిత్ర మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవచ్చు అన్నారు. పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించడంతో పాటు వారు అన్ని రంగాల్లో ఎదిగేలా తోట్పాటు ఇవ్వాలన్నారు.

గౌతంనగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వపు గవర్నర్ కొంక్యాన మురళీధర్, శ్రీప్రగతి మహిళా మండలి అధ్యక్షురాలు కోట సావిత్రమ్మ, షిర్డీసాయి యోగా సెంటర్ అధ్యక్షలు పాండ్రంకి మురళీకృష్ణ, మారుతీ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు పొట్నూరు నాగేశ్వరరావు, బిహెచఆర్‌సి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు మణిశర్మ, జిల్లా అధ్యక్షురాలు జ్యోతిర్మయి, జిల్లా సహాధ్యక్షురాలు సౌజన్యపట్నాయక్, సీఆర్‌పిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు బెందాళం వరలక్ష్మి, జేసీస్ అధ్యక్షురాలు తమ్మినేని ఉషారాణి, ప్రోగ్రాం డైరెక్టర్ సనపల తేజస్వి, స్నేహాంజలి, అలుగోలు లక్ష్మి ప్రసంగించారు.

# ప్రపంచ శాంతి, సాంస్కృతి పరిరక్షణ ఇస్కఫ్ లక్ష్యం

## ఏప్రిల్ 4వ తేదిన శ్రీకాకుళంలో ఇస్కఫ్ రాష్ట్ర సమితి సమావేశాలు, సాంస్కృతిక ఉత్సవాలు




**నవతరం- శ్రీకాకుళం**

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులు దురాక్రమణ పూరితమనిఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపలనర్సింహులుఅన్నారు. ఆదివారం శ్రీకాకుళం యన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ లో ఆహ్వాన సంఘం ఏర్పాటుఇస్కఫ్ జిల్లా అధ్యక్షుడు బుడుమురు వెంకట సూర్యానారయణ రాజుఅధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయిల్ నిక్షేపాల కోసమే కుంటి సాకులతో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా, ఏకపక్షంగా దాడులకు తెగబడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని వివరించారు. యుద్ధాలను సృష్టిస్తూ ప్రపంచంలో అశాంతికి అమెరికా కారణమవుతోందన్నారు. లక్షలాది మంది ప్రాణాలను యుద్ధాల పేరుతో బలి తీసుకుంటోందని వివరించారు. అరసం రాష్ట్ర సహ అధ్యక్షుడు నల్లి ధర్మారావు మాట్లాతూ ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే పద్ధతుల్లో సామ్రాజ్యవాద దురాక్రమణలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందులో భాగంగా వెనెజులా అధ్యక్షుడు మధురోను, ఆయన భార్యను అమెరికా కిడ్నాప్ చేసిందన్నారు. ఇప్పుడు ఇరాన్‌పై దాడికి తెగబడిందని తెలిపారు. శాంతి కాముకుడినంటూ, యుద్ధాలను నివారించే వాడినంటూ నీతిమాలిన మాటలు మాట్లాడడం ట్రంప్‌నకు మాత్రమే చెల్లుతుందని విమర్శించారు. ప్రపంచ శాంతి కాముకులందరూ ఈ దాడులను ఖండించాలని కోరారు.ఈ సమావేశం రంగస్థలకళాకారుల సంఘం నాయుకులు రామలింగచారి, బుడుమూరు శ్రీరామమూర్తి, ఇందిరప్రసాద్, గురుగుబెల్లి రాజేశ్వరరావు, యఱ్రమ్మా, ఇస్కఫ్, కార్యదర్శి జి నాగభూషణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యం మల్లేశ్వరరావు, లక్ష్మీ, చిక్కలగోవిందరావు తదితరులు మాట్లాడినారు. 2026ఏప్రిల్4 వతేదిన భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం రాష్ట్ర సమితి సమావేశాలు, అదే రోజున సాయంత్రం సాంస్కృతిక కళారూపాలు శ్రీకాకుళం నగరంలో నిర్వహించుటకు గాను ఆహ్వాన సంఘం నిమించడం జరిగింది.అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంఘసేవకరాళ్ళు లక్ష్మి, కవిత్రి యఱ్రమ్మాలకు సన్మానించారు.


# గ్లోకోమా రహిత ప్రపంచం కోసం ఏకమవుదాం....

**(నవతరం శ్రీకాకుళం )**




“ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు” సందర్భంగా ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దండు గోపాలపురం ఆవరణలో వృద్ధులకు ఆశా కార్యకర్తలకు గ్లోకోమా కంటి వ్యాధిపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఎం విశ్వనాథ్ గంగాధర్ మాట్లాడుతూ ప్రజలందరూ గ్లకోమా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని 40 సంవత్సరాలు పైబడిన వారు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సంపూర్ణ కంటి పరీక్షలు నిర్వహించుకొని తమ చూపును కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆప్తల్మిక్ అధికారి ఎం ఆర్ కే దాస్ మాట్లాడుతూ ముందస్తు కంటి పరీక్షలతో గ్లకోమా అంధత్వాన్ని నివారించవచ్చని , కుటుంబ చరిత్ర గలవారు మధుమేహ వ్యాధి గల వారు, బీపీ (రక్తపోటు) ఉన్నవారు,ఎక్కువ కాలం స్టీరాయిడ్ మందులు వాడిన వారు తప్పనిసరిగా గ్లకోమా కంటి పరీక్షలు మరియు రెటీనా పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. దానివలన కంటిచూపు కాపాడుకోవచ్చని గ్లోకోమా నిర్ధారణ అయినట్లయితే ముందుగానే గుర్తించి సకాలంలో వైద్యం అందించడం వల్ల వారి చూపును కాపాడవచ్చు అన్నారు. అవగాహన కార్యక్రమం అనంతరం 60 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీ హెచ్ ఎన్ డి కమలమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు కె కృష్ణారావు ,ఫార్మసీ ఆఫీసర్ కె జనార్ధనరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# యూత్ పార్లమెంట్ లో మెరిసిన కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు



KALAGA ROSHINI MURAPAKA LIKITHA GOLLI RAJARAJESWARI SARIPILLI DURGANJALI

**నవతరం- శ్రీకాకుళం**

నగరంలోని ఎల్ ఐ సి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు అంబేద్కర్ విశ్వవిద్యాలయం లో రాష్ట్ర స్థాయి కు నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2026 కు తమ కళాశాల నుండి మురపాక లిఖిత,గొల్లి రాజరాజేశ్వరి,సారిపల్లి దుర్గాంజలి,కలగ రోషిని ఎంపిక అయినట్లు డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె శివశంకర్ తెలియజేచారు, అనంతరం శివశంకర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ యూత్ అఫైర్స్ వారు నిర్వహిస్తున్న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కు నిర్వహించిన పోటీలో అంబేద్కర్ విశ్వవిద్యాలయం పరిదిలో 10 మందిని ఎంపిక చేస్తే తమ కళాశాల నుండి నలుగురు విద్యార్థులు ఎంపిక అవ్వడం గర్వంగా ఉందన్నారు అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో కూడా విద్యార్థులు సత్తా చాటాలని కోరేరు.
ఓఎంపిక అయిన విద్యార్థినులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా ఎన్ శేషా రెడ్డి, సెక్రటరి డా ఎన్ సుగుణారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డా బి.ఈ.వి.ఎల్ నాయుడు తదితరులు అభినందించారు.

# టెక్కలిలో ఘనముగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం



**నవతరం–టెక్కలి**

మహిళలకు మంత్రి అచ్చన్న శుభాకాంక్షలు. ఒనవతరం టెక్కలి. స్థానిక టెక్కలి ఆదిత్య కల్యాణ మండపం ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ఆధ్వర్యంలో టెక్కలి నియోజకవర్గం నాలుగు మండలాల నుండి హాజరైన వివిధ సంఘాల మహిళా అభ్యర్థుల తో పాటు ఆర్డీవో ఎం కృష్ణమూర్తి తో వివిధ హోదా గల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళలు కీలకమని రాష్ట్రంలో 5 లక్షల మంది మహిళలకు పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే మా లక్ష్యం అని మహిళా సమానత్వము కోసము, సాధికారిక కోసము హక్కులు పరిరక్షణ కోసం మొదట నుండి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భముగా శుభాకాంక్షలు తెలుపుచున్నానని వారు అన్నారు. తదుపరి ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళ సంఘాలకు 328 కోట్ల రూపాయలు చెక్కును పంపిణీ చేశారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళ శక్తి ,ప్రతిభ సాధనలను గుర్తు చేసుకుని వివిధ హోదాలో గల మహిళ అభ్యర్థులను మెమెంటో, దుశ్యాలువలతో సత్కారములు అందజేశారు.
రాష్ట్రంలోని మహిళలంతా ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. తదుపరి టెక్కలి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వన్ స్టాప్ కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కింజరాపు హరిప్రసాద్, బోయిన గోవిందరావు, బగా ది శేషగిరిరావు , హనుమంత రామకృష్ణ, అబ్బాస్, దేవానంద్ రాంప్రసాద్, రామచంద్ర రావు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ కళలను ప్రోత్సాహించాలి

- వైశ్యరాజు.తిరుమల రాజు
- సన్ సిల్వర్ పార్క్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**నవతరం- శ్రీకాకుళం**






స్త్రీ కళలను ప్రోత్సాహించాలని, సన్ సిల్వర్ పార్క్ అధినేత వైశ్యరాజు.తిరుమల రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పీఎస్ఎన్ఎం పాఠశాల ప్రాంగణంలో ఆదిత్య వాకింగ్, జుంబా డాన్స్ స్కూల్, సన్ సిల్వర్ పార్క్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా సన్ సిల్వర్ పార్క్ అధినేత వైశ్యరాజు.తిరుమల రాజు మాట్లాడుతూ మహిళల జీవిత ఆశయాలకు వెన్నుదన్ను అవసరమని, ఆరోగ్య విషయంలో అశ్రద్ధ కనబరుస్తూ ఒక తల్లిగా, సోదరిగా, అర్ధాంగిగా తమ బాధ్యతను నిస్వార్ధంగా నిర్వర్తిస్తారన్నారు. మా ఆధ్వర్యంలో మహిళలను గౌరవించటం ఆనందంగా ఉందని, ప్రతీ మహిళా నారీశక్తిగా ఎదిగి, వారికి ఇష్టమైన రంగాలలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యక్రమంలో భాగముగా చిన్నారులకు ఆటపోటీలను, పెద్దలకు నృత్య పోటీలను నిర్వహించగా గెలుపొందిన వారికి ఆకర్షణీయంగా బహుమతులను అందజేసి జుంబాడాన్సు తో సేదతీరారు. ప్రతీ మహిళా ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు వహించి, అందమైన కుటుంబ జీవితాన్ని, సంపూర్ణ ఆరోగ్యంతో గడపాలన్నారు. ఈ వేడుకలలో జుంబా డాన్స్ కోచ్ బత్తుల దేవి ప్రసాద్, ట్రెజరర్ బూరల రామక్రిష్ణ, ప్రెసిడెంట్ కింతలి సాయి కృష్ణ , వైస్ ప్రెసిడెంట్ పాండా, గేదెల.ఇందిరా ప్రసాద్, మహిళలు, చిన్నారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ధైర్యంగా నిలిస్తే సమాజం ఎదుగుతుంది....

**నవతరం–ఆమదాలవలస**



మహిళ ధైర్యంగా నిలిస్తే సమాజం ఎదుగుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలోని శారదా కళ్యాణ మండపం ప్రాంగణంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యుడు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ, ఈ రోజు ఎంతో ప్రత్యేకమైన రోజని, ప్రపంచమంతా మహిళా శక్తిని గుర్తించి, గౌరవించిన రోజని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవశుభాకాంక్షలు తెలిపారు. కేవలం ఇది ఒక వేడుక కాదని, ఇది ఒక గౌరవం, ఇది ఒక కృతజ్ఞతని, మన జీవితంలో మహిళల పాత్రలను గుర్తుచేసే ఒక ముఖ్యమైన రోజన్నారు.

Printed by **SIRIGIRI VARADARAJU**, and published by **SIRIGIRI VARADARAJU**, on behalf of **SIRIGIRI VARADARAJU**, and printed at : Kranthi Publications, D.No.2-504/1, **Aditya Nagar** Colony, **Arasavilli,** Srikakulam,Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, **Published at :** Kranthi Publications, D.No.2-504/1, Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, Editor : **SIRIGIRI VARADARAJU**, Email: navataramraju@gmail.com, **Cell : 9959007255, 8340844777**